4765

సంపాదకుడు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి [illegible]

ప్రబుద్ధాంధ్ర

సంపుటం ౮ [illegible]

కన్నబిడ్డకి సుఖం లేకపోతే

తల్లిప్రాణం గిజగిజ కొట్టుకుంటుంది

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] గా

[illegible]

సుందరమ్మని [illegible]

[illegible] తెలుసునా ?

చచ్చిన మనిషి కోసమే [illegible]

[illegible]

ఇంకే [illegible] ?


శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథ "[illegible]"

ఈసంపుటము [illegible]

తల్లిప్రాణం	...	వెల	—౧—	[illegible]	[illegible]
కలంపోటు	...		—౧—	,,	[illegible]
గూడుమారిన కొత్తసంకం	,,		—౧—	,,	[illegible]

కళాప్రపూర్ణ [illegible] రాజమహేంద్రి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్నకథలు



సంపుటము ౮] రాజమహేంద్రవరము ౩౧ మార్చి ౧౯౩౮ [౭ వ సంచిక

సి. పుల్లయ్యగారి సత్యనారాయణ వ్రతం

మా రాజమంద్రీ దుర్గాసినీటోనువారి స్టూడియోలో, సంపూర్ణ రామాయణం తరవాత, ప్రక్రమభంగం కాకుండా, సత్యనారాయణవ్రతం తయారుకావడం బాగానే వున్నది.

సాధుగుప్తుడు, సత్యనారాయణవ్రతం చేస్తానని మొక్కుకుని, కారణం యేమయినా, యెన్నో సంవత్సరాలకు గాని ఆ మొక్కు తీర్చుకోలేకపోయాడు. అలా ఆలస్యం చేసినందువల్ల అతను, చాలా దురవస్థల పాలయినాడు.

పుల్లయ్యగారున్ను సత్యనారాయణవ్రతం ఫిలిము తియ్యాలని సంకల్పించుకుని యెన్నాళ్ళకో గాని పని పూర్తి చెయ్యలేకపోయారు. ఆసంకల్పం కలిగిన తరవాత, ఎంత త్వరపడినా, స్టూడియోలో మాటిమాటికీ యేవో లోట్లేర్పడుతూ వచ్చి, వారికి, చాలా అంతరాయాలు కలిగినట్లు వింటూ వుండినాము.

దీన్ని పట్టిచూస్తే, యిలాంటి అలసత కలిగించే సన్నివేశం యేమయినా యీవ్రతంలోనే వుందా అనిపిస్తున్నది.

ఏది యేమయినా, సత్యనారాయణస్వామి కృపాకటాక్షాలవల్ల, అటు సాధుగుప్తుడూ, యిటు పుల్లయ్యగారు కూడా చివరికి మంగళపరంపరలు పొందినారు. చాలా సంతోషం.

మా రాజమంద్రీలోని దుర్గాసినీటోను పుల్లయ్యగారి పరిశ్రమ ఫలితంగా పరిపూర్ణమై, యిన్నాళ్ళకి మళ్ళీ ఫిలిములు తయారుచెయ్య సాగినందుకున్ను చాలాసంతోషం.

ఇక ప్రకృతం.

పుల్లయ్యగారు పురాణగాథ లెగగనివారు కారు. కాసులపేరు తయారుచెయ్యడం చూస్తే, యుగప్రవృత్తి సరిగా గమనించినట్లు లేకపోయినా, వారికి, సాంఘికాల మీద దృష్టి వున్నదనే రుజు వవుతున్నది. "చల్ మోహనరంగా" సమధిక మైన, వారికళాదృష్టిని చాలా చక్కగా విశదపరుస్తున్నది. అన్నవరం టాపికల్ కూడా, వారి,సంధానచాతుర్యానికి మంచివుదాహరణగా వున్నది.

వారు, దైవబలం చూపించతలుచుకున్నా రందామా అంటే, ఫిలిములో దానికి అవసరమైన సన్నివేశాలూ, ప్రయత్నాలూ యేమీ కనపడ్డం లేదు. సాంసారిక నిగామాధుర్యం చవి చూపించ పూనుకున్నా రందామా అంటే, రసపుష్టి కలిగించే ముఖ్యఘట్టాల కిందులో చోటే నాయకపోయింది.

సమయము వచ్చినప్పుడల్లా, పామరలోకాన్ని అద్భుతపారవశ్యము పొందవలెనన్న అలౌకికతా చాలక, రసికలోకానికి అట్టిసాధనకు సాహసమణీయతా స్ఫుటపడక, యీ

ఫిలిము, కేవలమూ తెనుగు టాకీల సంఖ్యను పెంచడానికే వుపకరిస్తున్నది కాని అంతకంటె మరేమీ లేదు.

అయితే, అలాంటి దానిమీద యీ విమర్శన యెందుకూ అంటారు?

ఇందులో, ఫిలిము తియ్యడం అంటే మాటలు కాదనే పరిజ్ఞానం చాలా యెక్కువగా కనపడుతున్నది. కళాభరితంగా తయారు చెయ్యాలనే వుద్దేశమూ, ప్రయత్నమూ, పరిశ్రమా స్ఫుటంగా ప్రతిఫలిస్తున్నవి. తృణం పణసమానులుగానూ, పణసమానులూ తృణంగానూ పరిగణించే ఆర్థికసంపత్తీ, పితృవాదార్యాలూ చక్కగా వెల్లడి అవుతున్నవి. కాల్పనికోద్యమం యొక్క మొదటి వేగాన్ని సంగ్రహించి చక్కగా నిలవతొక్కుకోగలిగే సైర్యం బహుముఖాల ప్రదర్శనలో మనవుతున్నది. నటీనట నిర్ణయానికి కావలసినంత పరిశీలనాశక్తి కూడా కొంత కొంత కనపడుతున్నది. న్యాయవాహకభాషలో వుండే మాధుర్యం గ్రహించగల యోగ్యతా నర్వత్రా వెల్లడి అవుతున్నది. ఉక్కిరిబిక్కిరి నాటకసంగీతాన్ని హద్దులో వుంచాలనే ఆవేదన కూడా వున్నట్లు కనపడుతున్నది. తోచిన దోషాలు కనిపెట్టి, చేతనైన సలహాలు చెబితే వాటికి స్వాగతం యిచ్చే పరిణతి కూడా వుందనిపిస్తున్నది.

అన్నిటికీ మూలం "యిది యిలా వుంటే యెంతో చక్కగా వుంటుం" దని వొక రూపం కల్పించుకుని ఆసాదించాలనే వుబలాటం యెక్కువగా వుంటున్నది.

అందుకోసం యీ విమర్శ.

ఇప్పటికి ఫిలిము నాలుగుమాట్లు చూశాను. ఈ విమర్శ పూర్తి అయేటప్పటికి, దానికి, మరో వూరికి వెళ్ళవలసిన గిరాకీ తగిలకుండా వుంటే, మరో నాలుగయిదు మాట్లు చూడతలుచుకున్నాను.

చూస్తాను.

ఒక్క సంగతి మాత్రం నే నిప్పుడు బాహాటంగా చెప్పగలను.

చూసినకొద్దీ, సంస్థాగతమైన దోషాలు నిశితపడి స్ఫురిస్తూ ఆశాభంగం కలిగిస్తూ వుండినా, కొత్త కొత్తవి కనపడుతూ—అంటే దృష్టికి తగులుతూ రోజూ రోజూ సంఖ్య పెరిగిపోతూ వుండినా చూడాలనే వుత్సాహం మాత్రం విరిగిపోవడం లేదు.

నగటునూ కలగడం లేదు.

చూపులు తనిపి, మనస్సుని పులకలు వేయించి, ఆనందబాష్పాలు ఆవిష్కరింపించే సన్నివేశాలిందులో కొన్ని వున్నవి.

అదీ దీనికి కారణం.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

పండిత మాడపాటి హనుమంతరావు గారు

"గోలకొండపత్రిక మేనేజరుగారికి—అయ్యా, నాయొద్ద న్యాసప్రతులలో ౧౭ తక్కువగా వచ్చినవి. మహిళాసభాధ్యక్షురాలివి ౧౦౦ తక్కువగా నున్నవి. దయచేసి పంపగలరు"

మహిళాసభాధ్యక్షురాలు మాడపాటి హనుమంతరావుగారి భార్య. నిజాంరాష్ట్ర చతుర్థాంధ్రమహాసభాధ్యక్షులు శ్రీరావుగారే. తమతమ యుపన్యాసముల [illegible] లను (౨౦౦౦ లను) ఓపికతో స్వయముగా [illegible] నారు. ప్రతి చిన్నవిషయములోను [illegible] అవంత పొరపాటును గూడ గున్మడి [illegible] సహింపనే సహింపరు.

తమ యింటి లెక్క యెట్లో ప్రజానిధి లెక్కయు నట్లే. దమ్మిడీ దమ్మిడీ లెక్క పెట్టవలె. ఆలెక్క సరిగా కుదురవలె. వ్యర్థముగా పోరాదు. "ఆనగొంది లెక్కలు" వారికి సరిపడనే సరిపడవు.

*　　*　　*　　*

ఇంచుమించు ౧౭ సంవత్సరముల నాటి మాట. ఆనాడు హైద్రాబాదులో తెనుగువారికి సంస్థలు లేవు. సంఘటన [illegible]మంతకును తక్కువ. మహారాష్ట్రుల సంఖ్య తక్కువైనను [illegible]వారిదే ప్రాధాన్యము. ఒకసభలో నొక తెనుగుపెద్ద [illegible]నిషి సభావేదికపై నెక్కి యుపన్యసింపబోయినాడు. [illegible] మహారాష్ట్రులు గోలపెట్టినారు. ఆపెద్దమనిషితోపాటు

శ్రీ హనుమంతరావుగారును సభను వదలివెళ్లినారు. ఆది న్నఘట్టమే ఆంధ్రోద్యమశంఖుస్థాపనకు కారణమైనది. నేడు మహారాష్ట్రులకన్న ముందంజ వేయుచున్నారు ఆంధ్రులు. ఇంతంతయు రావుగారి నిరంతరకృషి ఫలితము. వారి యాంధ్రాభిమానమునకు నిదర్శనము.

* * * *

గొప్పవక్త కాడు. గొప్పపండితుడును కాడు. కవిత్వము చిన్నప్పు డేవో కొంతగ్రంథముగా వ్రాసిన పద్యములు కలవు. పరిశోధకులకు తప్ప వితరులకు సంగతే



తెలియదు. ఇంగ్లీషులో మెట్రిక్కు హద్దు. పార్సీలో సాదీని సాధించెను. ఉర్దూలో మంచి పాండిత్యము. తెనుగులో గ్రాంథికవాది. కాని గ్రాంథిక వ్యావహారిక చర్చలో తమ విలువగల వోటు నెవ్వరికిని ఇయ్యరు. ఐతిహాసికుడు కాడు. పరిశోధకుడు మున్నే కాడు. అయితే యిన్ని "పను" లతో ఒప్పియు వీరి కీ ప్రాముఖ్య మెట్లు వచ్చెను? అదియే వీరి జీవితరహస్యము.

* * * *

శ్రీ పంతులవారికి చేపట్టిన విషయములు చెల్ల పట్టు విల మెరుగు. కార్యసాధకుడు. ప్రజోపయోగార్థమై యారాధనమునుగా చేసికొనినవారు పరిపాలన అయినను నాథారణముగా నియమోల్లంఘన మభిలషించరు.

ఏవిషయమును గురించి ముచ్చటించినను—సభలో గాని, ఇంటిలో గాని—ఆవిషయమును విపులీకరించి, తిన్నగా, నెమ్మదిగా, కథాక్రమముగా, పూసగ్రుచ్చినట్లు, విషయము పూర్తియగునవరకే, శ్రోతల కానంద ముండునంతవరకు, సాగదీయుదురు.

* * * *

ఎవ్వరి మనస్సును గాని, ఏకారణముచే నైనను గాని, నొప్పింపకూడ దనునది వారి నీతిమార్గములలో ప్రధానసూత్రము. "అన్యుల మనమును నొప్పించక తా నొవ్వక తప్పించుకొ తిరుగువాడు" అని యూనానీ పే నిజాంరాష్ట్రకవి యైన వ్రాసియుండిన, అట్టి వీరి మనసులో నుంచుకొని యేదో వ్రాయుచుందే నేమొ యని మిత్రులందరిలో గుసగుసలు బయలుదేరియుండును. ఎవ్వరేని రావుగారి అభిప్రాయము కోరిన వారికి మనసిచ్చి చెప్పుదురు. "పుత్రో న పుత్రీ" యనుటే జోస్యముగా నుండును. అభిప్రాయభేదమును విధిలేక ప్రకటింపవలసినదే యుండిన అది ద్రావిడప్రాణాయామన్యాయముచే సిద్ధింపజేతురు.

* * * *

నాయకుడైన వానికి ఒకానొక సమయములో శీఘ్రనిర్ణయము (Quick decision) ఉండవలెను. వీరు తరచుగా వికల్పన్యాయములో చిక్కియుందురు.

నాయకుడు సమయమునకై పొంచియుండవలెను. సమయము వచ్చినప్పుడు దానిని తటాలున గ్రహించి లాభము పొందవలెను.

అట్టిసాధనకు సాహసము (risk) కావలెను. రావు

గాలో (అవకాశము కలుగని యెడల నేమో) యాగమనము వ్యక్తము కాలేదు.

*   *   *   *   *

వీరిలో నొక గొప్ప లక్షణము కలదు. ప్రజాసేవకులను ప్రాయశః కాంగ్రెసు నుద్యమములో వీరికి పక్షివంటి (eagles eye) కలదు. అట్టివారిని జారిపోకుండ నున్నను జారనీయక తమ దృష్టిపథమందే యుంచికొని ప్రోత్సాహపరచి రంగములోనికి లాగుచుందురు. సహాయకులను అనుయాయులను సిద్ధముచేసికొనుట నాయకుని లక్షణములలో నొకటి.

ఎత్తైన వారు కారు. స్థూలశరీరులు. ఆస్థూలత వారి నడక నేటిలో నడవడికను నటులే నెమ్మదిగా సాగించును. స్వీయప్రకటనమును ఆత్మోత్కర్షను గోరరు. ఆడంబరము లేదు.

ఉపన్యాసములందు సాధారణత యెట్లో జీవనమందును నట్లే. కళోపాసకులు కారు. భావానుగుణ్యముగా నింటి గోడలు క్యాలెండరు అలంకారముల నైన నోచుకొనలేదు.

*   *   *   *   *

సభావేదికాలంకారకులు, వాగ్రంగసింహులు, స్వార్థనిమిత్తకౌటిల్యులు, పత్రికాప్రకటితులు, మతావేశోన్మాదులు, దాంభికోత్తంసులు,—నాయకులు పలుతెరగుల వారై యుందురు. మన రావుగారు పై తెరగులలో నొక్క దాని కైనను చేరినవారు కారు. తమ యుద్యమమూలమున జీవనోపాధి యగు ప్రాక్టీసును నష్టపరచుకొనినారు.

ఉత్సాహవంతులను ముందునకు నడిపించుటలో నానందింతురు. ఆంధ్రాభిమానము మెండు. మనవారు—ఏ ప్రాంతీయు లైనను సరియే—పేరు ప్రతిష్ఠలు పొందుచున్నా రనిన అది వారికి విందు. ప్రాంతీయదురభిమాన పిశాచావేశితులై యాత్మోత్కర్షలో తగుల్కొని యైక మత్యదూరు లైన యాంధ్రులలో రావుగారి యీ గుణము అనుకరణీయము.

*   *   *   *   *

ఉత్సాహము, తాత్కాలికావేశము, ఉద్రేకము పొంగకమున్నే శాంతించుట,—ఇవి యాంధ్రునికి—పూర్వమందు గాని, పశ్చిమమందు గాని, నలసలో గాని—ప్రత్యేకలక్షణము లని పేరడము లైన యంశములే. వీరి ముఖ్యాంధ్రలక్షణమునకు దూరు లైనారు. మాటలందు గాని, కార్యములందు గాని ఆవేశముచూపరు. శ్రద్ధను పూర్తిగా పూని యుందురు. ఇదియే నిష్కామకర్మ ప్రథమసోపానము.

*   *   *   *   *

తమ ప్రథమకళత్రమువలన నొకే కూతురు. ఆ బాలికకు వివాహ మైనప్పుడు యువకులు తమ యసమ్మతిని రావుగారు తమ "హృదయదౌర్బల్యమును" ప్రకటింపవలసివచ్చెను. ఇప్పుడు సంఘసంస్కారులు. జిల్లాలలో ప్రచారార్థ మరిగినప్పుడు మాత్రము మడిపంచ తమ తోలుపెట్టెలో నుండి తీరును. పంతులుగారికి వేరు సంతానము లేనందున పిల్లల సందడి యెరుగరు. అందుచే తమ బల్లపైని కాగిదములు కలము ఫల్లి యథాప్రకార సిద్ధిలోనే యుండును.

*   *   *   *   *

హిందూసమిష్టికుటుంబముల గందరగోళముల నెరుగరు. వీరి కన్నగారు కలరు. ఇటీవలనే వీరి యన్నగారు చనిపోయిరి. పేరునకు సమిష్టికుటుంబమే. కాని చిన్నప్పటినుండియు వీరు బయట బయటనే పెరిగినవా రగుటచేత సమిష్టికష్టసుఖముల సంతిగా నెరుగరు.

"అరే" అను మిత్రులు వీరికి లేనే లేరు. "ఓయ్" తెగవా రొకరిద్దరే! "ఆర్యవర్య" పరిచయస్థులే బహుళము.

*   *   *   *   *

పంతులుగారింటిలో నొక ప్రాత పటము కలదు. బుర్రమీసాలు, ౭౪ అంగుళముల యెత్తుగల తుర్కీటోపీ, మోకాళ్లపై చిందులాడు షేర్వాని, పైజామా, దిట్టమగు శరీరస్థౌల్యము—ఇవి ఆపటమందలి విశేషాలు. సుమారు ౩౦ ఏండ్లవయస్సును సూచించును. అజమీారు షరీపునుండి హైద్రాబాదుపై నవాలు వేయవచ్చిన

పైల్వానును సూచించును. ఆపట మేమూలనో దాగి యున్నది. బయటివారికి గోచరించదు.

......ఇప్పుడు రావుగారికి ౫౩ సంవత్సరముల వయస్సు. ఈ ౩౦ ఏండ్లలో నింత గొప్ప మార్పు!

నిజాంరాష్ట్రములోని విద్యావంతులైన యాంధ్రులలో నీ ౧౦—౧౫ ఏండ్లనుండియు ఇట్టిమార్పులు జరుగుచున్నను "దొర" జాతివారు మాత్రము తమ "చిత్త నిత్యస్థితి" ని నిరూపించి కొనినారు.

రావుగారు మితజీవులు. నగినాగరికుల యభ్యాసములు (ఫ్యాషన్, సిగరెట్, టాకీవగైరాలు) బొత్తిగా లేవు. బెజవాడ సరిహద్దగు మధిర తాలూకావారై ప్రాతముల్కీ అయినను పూర్వాంధ్రసంస్కారమే హెచ్చుగా కనబడుచున్నది. ప్రతి ప్రజాసంస్థలోను సభ్యులై ఆలోచనలు చెప్పి శ్రద్ధతో పనిచేసి లోకసంగ్రహార్థమై తమ శక్తికొలది సేవజేయు హనుమంతరావుపంతులుగారు ఆంధ్రమహాపురుషులలో ముఖ్యులనుటలో నేమియు సందేహము లేదు.

సురవరం ప్రతాపరెడ్డి

మద్రాసుకు ఆపేరు ఎట్లు వచ్చినది?

మదరాసు : చెన్నపురి

1825 ప్రాంతమున బంద్లి రామస్వామినాయుడు అను ఆయన మద్రాసు రివిన్యూపద్ధతిని గురించి ఒక పుస్తకము వ్రాసెను. మరి ఏబదియేండ్ల తరవాత మదరాసు ప్రభుత్వమువారు దానిని తమయొక్క మాన్యమున పునర్ముద్రించిరి (Selections from the Records of the South Arcot District)

ఆగ్రంథమున రామస్వామినాయుడు మద్రాసు పట్టణమును గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు: 'మచిలీపట్టణములోనో, ఆర్మగాన్‌లోనో ఉండెడి ఈస్టు ఇండియా కంపెనీ ప్రతినిధులు మాధవాయిపాలెము చెంతగల పాలకొల్లు నివాసియు, మాపెద్దలలోని వాడును అయిన బేరీ తిమ్మప్ప ద్వారా దక్షిణాదిన సముద్రతీర ప్రాంత ప్రదేశములను సంపాదించుటకు ఈదేశపు రాజులతో సంప్రదించిరి. ఈస్టుఇండియాకంపెనీవారికి మద్రాసున ఫ్యాక్టరీ కట్టుకొనుటకు హక్కును బేరీ తిమ్మప్ప దామెర్ల వెంకటప్ప నాయకుని వలన సంపాదించెను. చంద్రగిరిలో పరిపాలన చేయుచుండిన శ్రీరంగరాయలు వలన ఎగ్మూరు, తొండవాడు, పదుప్పాల్ గ్రామములను ఈస్టుఇండియాకంపెనీ వారికి దానపట్టా ఇప్పించెను. ఫ్యాక్టరీ కట్టుకొనుటకు అనుమతినిచ్చుచు దామెర వెంకటప్పనాయకుడు ఒక షరతుపెట్టెను. ఏమన కొత్త ఫ్యాక్టరీ తన తండ్రియగు చెన్నమనాయకుని పేర బరగవలెనని. ఫ్యాక్టరీకి ఉత్తరపు దిక్కున కట్టబడిన చెన్నపట్నము యొక్క అభివృద్ధికి తిమ్మప్ప చాల సాయపడెను. చుట్టుపక్కలనున్న పల్లెల నుండి జనులను విశేషముగ ఆకర్షించి అచ్చట స్థిరపడునట్లును, వారు వివిధవృత్తులను అవలంబించునట్లు అతడు చేయగలిగెను. చెన్నకేశవ పెరుమాళ్లు ఆలయమును చిన్న మల్లేశ్వరస్వామి ఆలయమును అతడు నిర్మించెను. అప్పుడు ఇక్కడ ఈస్టిండియాకంపెనీవారి ఏజంటుగానుండిన డే అనువాడు ఫ్యాక్టరీ కట్టుటకు ప్రయత్నించెను. డే ఫ్యాక్టరీ కట్టదలచిన స్థలములో అప్పటికి పల్లెవాళ్లు కాపురముండిరి. ఆపల్లెవాళ్ల పెద్ద పేరు మద్రాసన్. అతడు క్రైస్తవమతావలంబి. ఆచుట్టుపట్ల అంతయు అతని అరటితోట. డే కట్టుకొను ఫ్యాక్టరీకొరకు తన అరటితోట పోగొట్టుకొనుటకు అతనికి ఇష్టము లేకపోయినది. అప్పుడు బేరీ తిమ్మప్ప తనపలుకుబడి సంతటిని ఉపయోగించి మద్రాసెన్‌తో సంప్రదించి కట్టబోయే ఫ్యాక్టరీకి ఆపల్లెవాని పేరు పెట్టి మద్రాసన్‌పట్నము అనిపిలుచునట్లు కరారుచేసి ఆస్థలమును కంపెనీవారికి సంపాదించిపెట్టెను. మద్రాసెన్ పట్నము క్రమముగా మద్రాస్‌పటమ్ అయినది."

విలియమ్‌ఫాస్టర్ గ్రంథములో (The Founding of Fort St. George, Madras 1902) కూడ ఈ కథ ఈయబడినది. కాని ఆగ్రంథకర్త ఈకథ సత్యదూరమైనదనుచున్నాడు. బేరీ తిమ్మప్ప కాలమునకు

పిమ్మటనుగాని ఎగ్మూరు, తొండవాడు, పుదుప్పాక్ గ్రామములు ఇంగ్లీషువారికి ఈయబడలేదు. డే దొరకు ఈస్థలమును ఇప్పించిన మధ్యవర్తియు, కోటచుట్టు నివశింపవలసినదిగ ప్రజలను హెచ్చరించిన ప్రోత్సాహకర్తయు బేరీ తిమ్మప్పకావచ్చును. నాయకరాజు డే దొరకుయిచ్చిన అసలు ఫర్మానాకాని, ఈస్థలసంపాదన విషయమున ఆతడు మచిలీపట్టణమునందలి తన అధికారులకు ఆర్మాగాన్ నుండి 1639 జూలై 27 వ తేదీని వ్రాసిన అసలు ఉత్తరముకాని ఇప్పుడు లభ్యము కావు. కాని ఆరెండు కాగితములకు మూడేసి ప్రతులు లండనులోని ఇండియా ఆఫీసు రికార్డులలోనున్నవి. (Memories of Madras-Lawson 1905) వాని అన్నిటియందును మద్రాసపటమ్ అను పేరు ఉన్నది. ఇక మద్రాసన్ అను కిరస్తానీ పల్లెవానిపేర ఈపట్టణము ఏర్పడినదనుట ఎట్లు పొసగును ?

మద్రాసు పటమ్ అనునది ఈస్థలమును డే పొందక పూర్వమే దీనికున్న నామము. స్థలము ఇచ్చిన నాయకరాజు కోరికపైని ఈక్రొత్త జనపదమునకు ఆరాజు తండ్రియగు చెన్నప్పపేర చెన్నప్పపట్నము అని పిలువబడజొచ్చినది. చెన్నప్పపట్నము క్రమమున చెన్నపట్నము అయినది.

ఈప్రదేశమును చెన్నప్పపట్నము అని పిలువవలెనని ఒడంబడికలో ఒకషరతు ఉన్నను ఈస్టిండియా కంపెనీ ప్రతినిధులు మొదటినుండియు దానిని ఆపేరుతో పిలుచుటకు మోజుపడలేదు. మద్రాసు పటమ్ అను పేరే వారు వాడుచువచ్చిరి. కాని ప్రజలలో మాత్రము చెన్నపట్టణము అను పేరు మాసిపోలేదు. మద్రాసును ఈదేశస్థులు ఇప్పటికిని చెన్నపట్టణమనే వ్యవహరింతురు.

వలస నెలకొన్న ఆంగ్లేయులు మాత్రం అవుడు పట్టుదలగా మద్రాస్ పటమ్ అనే వ్యవహరించిరి. అంత పెద్ద పేరు పలుకలేక వ్యవహార సౌలభ్యము కోసము మద్రాసు అని వాడజొచ్చిరి. 1642 వ సంవత్సరము నాటికే మద్రాస్ అను చిన్నపేరు విరివిగ వాడబడుచున్నదనుటకు ఆనాటి ఉత్తరముల సాక్ష్యమును ఫాస్టర్ చూపుచున్నాడు.

కాని మద్రాసు అనే పదమునకు ఉత్పత్తి ఇంతవఱకు కనుగొనబడలేదు. పాతపటములలో కొన్నిటియందు ఇపుడు ట్రిప్లికేన్, రాయపేటగల భాగములకు మద్రాస్ పట్టణమ్ అను పేరు పెట్టబడియుండుట కానవగును. 1673 నాటి మద్రాసు మ్యాపు నొకదానిని ఫ్రయర్ 1698 లో ప్రచురించియున్నాడు. అందులో ఫోర్టులోని ఒకభవనము గవర్నరు మందిరము అని పేర్కొనియున్నాడు. అది ముహమ్మదీయుల భవనమువలె నున్నది. ముహ్మదీయులు మద్రాసా (కళాశాల) అని పిలుచు భవనము ఇదియే కావచ్చును. 'మద్రాసా' నుండియే మదరాసు పుట్టినదని ఒకవాదము.

1681-వ సంవత్సరము సాన్‌థోములో ఉండిన బుడుతకీచుల ఉత్తరములలో ఫోర్టుసెయింట్ జార్జి చుట్టుపట్ల ప్రదేశమునకు 'మదరజా' అని పేరు ఉన్నట్లు వ్రాయబడియున్నది.

ఏమిఉన్నను మద్రాస్ అను పదమునకు ఉత్పత్తిమాత్రము తెలియరాదు. అర్థముగల చెన్నపట్టణము అను పేరు అడుగున బడుటయు, అర్థములేని మద్రాస్ అను పేరు మంచిప్రచారమున నుండుటయు ఒకవిశేషము. చెన్నపట్టణము అను పేరు ప్రచారమున ఉండుచో ఇది తెనుగు వానిగడ్డ అని చెప్పకయే చెప్పినట్లు అగును. మన ప్రాబల్యమును తెలుపు ఈపేరు అడుగున పడిపోవుట మనదురదృష్టమే.

మనకు అంతఅదృష్టముపట్టి మనకు ప్రత్యేకరాష్ట్రము ఏర్పడి, మద్రాసునగరములో మనభాగము మనము పుచ్చుకొనగలిగినయెడల మన మద్రాసునగరభాగమునకు చెన్నపట్టణము అను నామమును ప్రభుసమ్మతముగా నొనర్చుకొని ప్రచారమునకును తెచ్చుకొందముగాక !

ఆంధ్ర శేషగిరిరావు, బి. ఏ
(ఆంధ్రభూమి సంపాదకులు)

వ్యాఖ్యానములు

గొల్లకలాపమూ, భామకలాపమూనూ

భరతమునిప్రణీత మైన నాట్యశాస్త్రం, ఆసేతుశీతాచల మైన భారతదేశం అంతటికీ సర్వసామాన్యమే అయినా, భిన్నభిన్న దేశాలలోనూ అది భిన్నసంప్రదాయాలతో ప్రదర్శించబడుతున్నట్టున్నది.

గుజరాతీల గర్భనృత్యమూ, మళయాళీల కథాకళీ, మన కూచిపూడి భాగవతాలూ—ఇలాంటివి ఇందుకు నిదర్శనం.

సంగీతంలో కూడా హిందూస్థానీ కత్తనీ, కర్ణాటక కత్తనీ రెండు మార్గాలేర్పడి యీ భిన్నతను స్ఫుటపరిచాయి.

అయితే :

ఈభిన్నసంప్రదాయాలు దేనికదే రమణీయంగా వుండవచ్చు. అవి అన్నీ కూడా మూలసూత్రానికి అనుగుణంగానే వుండవచ్చును. కాని మనవిషయం చెప్పుకోవలసి వచ్చినప్పుడు కూచిపూడి సంప్రదాయం తప్ప మరో సంప్రదాయం మనకి ఆనందజనకం కాలేదు. "నాది" అనే మమకారం వున్నచోట, తక్కినవి వినోదకరాలుగానే పర్యవసిస్తాయి; గాని హృదయానికుత్తేజనం కలిగించలేవు.

కాని, యితర్లు తమ సంప్రదాయాలను ఆదరించుకుంటూ వున్నట్టూ, పోషించుకుంటూ వున్నట్టూ, నవశక్తి కలిగించుకుంటూ వున్నట్టూ, మనం, మన సంప్రదాయం విషయంలో శ్రద్ధ చూపించుకోడం లేదు.

ఆంధ్రసామ్రాజ్యం అస్తమించాక, సర్వవిధాలా మనకు ఆత్మప్రత్యయమే కరువయిపోయింది.

ఇతరదేశంలో యేదో వొక వుద్యమం బయలుదేరుతుంది. కాని అది అక్కడ పెరగదు. అక్కడ వుండనే వుండదు. అది అమాంతంగా మన దేశంలో వురుకుతుంది. ఇక్కడ పెనవేసుకుపోతుంది.

ఈ విషయం రుజువుచెయ్యాలంటే వొక్క హరనాథాహన్నులు చాలు.

ఏతావతా,

కూచిపూడి సంప్రదాయానికి గొల్లకలాపమూ, భామకలాపమూ తలకట్టులని చెప్పడం అతిశయోక్తి కాదు.

వాటిలో సమగ్ర మైన శాస్త్రీయతా, పరిపూర్ణ మైన కళా, కూలంకష మైన పాండిత్యమూ, అన్నిటికీ ముఖ్యం, సర్వాతిశాయి అయిన ఆంధ్రజాతీయతా పూర్తిగా నిహితా లయి వున్నవి.

రాత్రి భోజనా లయినది మొదలు కరకర పొద్దుపొడిచే దాకా, నరసగా మూసు లేక నాలుగు రాత్రులు రసికులను వుత్సాహంతో కూచోబెట్టి, ఆనందముగ్ధులను చేసే యోగ్యత వాటిలో చాలా వున్నది.

నిన్న మొన్నటివరకూ బీదలూ, సాదలూ, జమీందార్లూ, రాజులూ, చక్రవర్తులూ కూడా ఆవిద్యను ఆదరించి, ఆవిద్వత్త కల వేశ్యలనూ ఇతరజాతుల పురుషులనూ రాజోచితంగా సన్మానిస్తూ వచ్చారు.

కాని నేడవి మన దేశంలో అస్తమించిపోతున్నవి.

సంఘసంస్కారావేశం వచ్చి, అసలే స్థైర్యం లేని మన బుద్ధులను పూర్తిగా పెడదారికి లాగివేసింది.

కాగా, మన దేశంలో వ్యభిచారం తగ్గలేదు గాని, పెరిగిన్నీ పోయింది కాని, కళకు మాత్రం వినాశం సంభవించింది.

ఇవాళ, తెనుగుదేశం అంతా గాలించి చూస్తే వేశ్యలయినా, ఇతరజాతి పురుషు లయినా యీవిద్య నేర్చిన వారు పదిమంది అయినా వున్నారో లేరో.

వారయినా ఆయుర్దాయం వుండడంవల్ల మన కళ్ల యెదట వుండగలిగారు; కాని వారి విద్వత్తను చూసే వారే కాదు, స్మరించేవారున్నూ కనపడరు.

అగ్రజాతుల యిళ్ల పెళ్లిళ్లలో అగ్రతాంబూలం పొందే ఆవిద్యల స్థానం యిప్పుడు ఖాళీగా వుండిపోయినా బాగుండిపోను; కాని కొంపలు కాల్చే బాణసంచాలూ, వోత్రమంగళ్ల బుట్టబొమ్మలూ, దాన్ని ఆక్రమించాయి.

శారదాశాసనం వచ్చి దొంగపెళ్లిళ్లు ప్రారంభం అయిన తరవాత, అసలు, మన వారి పెళ్లిళ్లలో పవిత్రతే మాయ మయిపోయింది.

ఇంతకీ :

భవిష్యత్తున అయినా ఈవిద్యకు పునరుద్ధారం కలుగుతుందో లేదో, కలగడానికి బీజం అయినా నిలుస్తుందో లేదో తోచకుండా వుంది.

కాని వొక్క అవకాశమూ, కించిత్తు ఆశా మాత్రం కనపడుతున్నవి.

ఇప్పుడు తెనుగుటాకీల సంఖ్య పెరుగుతున్నది.

ప్రతీటాకీలోనూ తప్పకుండా నృత్యం యేర్పాటు చెయ్యబడుతున్నది? కాని అది తెనుగునృత్యం మాత్రం కాదు. భరతశాస్త్రానికి అనుగుణమైనా కాదేమో,

మన టాకీడైరెక్టరులు, ఇప్పటికయినా భావదాస్యం వదల్చుకుని, టాకీలలో నృత్యం అవసరం వచ్చినచోట గొల్ల, భామకలాపాలలో వుండే రసవత్తరఘట్టాలను ఏర్పాటు చేస్తే అమూలంగా అయినా మన విద్య బతుకుతుంది.

టాకీలూ బాగుపడతవి.

మనమూ బతికే వున్నా మనిపించుకుంటాము.

అవసరమూ, అవకాశమూ వైశ్యులకే యెక్కువ

“విద్య లేనివారు మన జాతిలో వుండకూడ దని మనము గట్టి ప్రయత్నము చేయవలెను. వ్యాపారము బాగుగ సాగుటకు విద్య అవసరము. పరిశ్రమలు స్థాపించుటకు, వాటిని బాగుగ నడుపుటకు పారిశ్రామికవిద్య అవసరము. వ్యవసాయము బాగుగ నడుపుటకు వ్యవసాయ సంబంధ మైన విద్య అవసరము. కనుక, పట్టుదలతో మనము ధర్మముక్రింద తీయుచున్న సొమ్మును మనబాల బాలికల విద్యక్రిందనే వినియోగించవలెను. మనలో ధనవంతులు బీదవారల పిల్లలను తమ పిల్లల వలెనే చూచుచు వారికి విద్యాదానము చేయవలెను. కన్యకా పరమేశ్వరీఆలయములకు వసూ లగు సొమ్మును అనవసరముగ విశేషము రాగభోగాదులకు, ఉత్సవములకు ఖర్చు చేయక విద్యావ్యాప్తి కొరకే వినియోగించవలెను”

రాయలసీమకు సంబంధించిన (మహానంది) వైశ్య మహాసభలో, అధ్యక్షులు, పసుమర్తి వీరభద్రస్వామిగారు వైశ్యులలో విద్యావ్యాప్తినిగురించి చెప్పిన మాట లివి.

స్వామిగారు పట్టభద్రులు. విజయనగరంలో, మహారాజావారి కళాశాలలో ఉపాధ్యాయులు. కనక వారు విద్య విలవ గ్రహించడం ఆశ్చర్యకరం కాదు.

మరిన్ని, వారు, స్వయంగా సంపన్నులు. మిల్లుయజమానులు. పైపెచ్చు మహోదారులు. దానధర్మాలు అంటే వారి పరమానందం. కనక, వారు, బీదలను ఉద్ధరించవలసిన అవశ్యకం గ్రహించడంలోనున్ను వింత లేదు.

ఇక విశేషం యేమి టంటే ?

వైశ్యులు, ధర్మంకింద తీస్తూ వున్న డబ్బూ కన్యకా పరమేశ్వరి పేరుమీదుగా వసూ లవుతూవున్న డబ్బూ వైశ్యయువకుల (యువతుల ?) విద్యాభివృద్ధి నిమిత్తమే యెక్కువగా ఖర్చుపెట్టా లని అంటున్నారు వారు.

నిజంగా, యిది, చాలా గొప్ప సలహా.

అయితే : వైశ్యులు ధర్మంకింద కేటాయిస్తూ వున్న డబ్బు వొక్క వైశ్యులవల్లనే సమకూడడం లేదు. సకల జాతులవారితోనూ జరిగిన వర్తకంలో మిగిలిన లాభం లోనుంచే—అంటే ఆబేరాలలో తమకు లాభం మిగిలినా మిగలకపోయినా ప్రత్యేకశ్రద్ధతో ధర్మం పేరిట వసూలు చేసిన డబ్బుతోనే వారు ధర్మకార్యాలు చాలా వరకూ నిర్వహిస్తున్నారు. అలాంటప్పుడు, ఆసొమ్ము, వొక్క వైశ్యవిద్యార్థుల నిమిత్తం మాత్రమే వినియోగించా లంటే వర్తకం దెబ్బ తినదూ ? ఇతర్లందరూ యీవిషయంలో భిన్నమార్గం తొక్కడం తటస్థపడితే అసందర్భా లేర్పడవూ ?

ఇలాగ, ఈసూచనలలో కొంత విప్రతిపత్తి లేకపోలేదు ; కాని మొత్తంమీద, యిది, ప్రశంసాపాత్రం అని నిరాఘాటంగా చెప్పవచ్చు.

వైశ్యు లందరూ ఈసూచనమీద శ్రద్ధగా పర్యాలోచనలు చెయ్యవలసివుంది.

నిజం చెప్పవలసివస్తే దేశం యావత్తూ అజ్ఞానాంధకారం కమ్ముకుని వున్న యీకాలంలో కూడా వైశ్యులు మాత్రం ఆర్థికసూత్రాలు మరిచిపోలేదు. స్వామిగారు చెప్పినట్టు, వాణిజ్యాని కంతకూ సర్వాధికారులుగా వుండవలసిన మన వైశ్యులు, ప్రస్తుతం దళారీలుగా మాత్రమే వుండినా ఆర్థికవిషయాలలో వారి ప్రత్యేకత ఇప్పటికీ స్ఫుటంగానే కనపడుతున్నది. డబ్బు విలవా, దానిని పుట్టించే వుపాయాలూ వైశ్యులకు తెలిసినట్టు, మనలో, మరెవరికీ తెలవనే తెలవవు.

వర్తకవ్యాపారాల సందర్భంలో, వారు, టోలీలు కూడా నిక్కచ్చిగా వసూలు చేస్తారు; కాని సమయం వచ్చిం దంటే—ధర్మాలు చెయ్యాలని సంకల్పం కలిగిం దంటే సంచులకు సంచులు కుమ్మరించేస్తారు. దాన ధర్మాల ప్రసక్తి వచ్చినప్పుడు, మనలో, రాజులతో పాటూ, జమీందార్లతో పాటూ వైశ్యులను మాత్రమే చెప్పవచ్చు.

అయితే, వారు, ఇప్పుడు చేస్తూ వున్న దానధర్మాలలో చాలామట్టుకు కాలానుగుణ్యంగా లేవనీ, కొంత కాకపోతే కొంత అయినా సోమరితనం పెంచుతున్నాయనీ చెప్పవచ్చు. ఉదాహరణకు సత్రాల విషయం తీసుకుందాము. తెనుగుదేశంలో వైశ్యుల అన్నసత్రాలు లేని పట్నాలు తక్కువ. ఆగంతుకులకు ఆసత్రాలలో అయ్యిగిస్తూ వున్న సౌకర్యాలు అపారంగా వున్నవి; రాజమహేంద్రి లాభమూ? ఆదానధర్మాలవల్ల వారికి నిక పెద్దదెబ్బతగుల్తున్న దంటే మేము కాదనము. అయితే; సారస్వ గాని, జాతికి గాని, తెగలకు గాని అవి యెంత కవిపంగా వుపకరించడం లేదు.

మేము నగరంలో వున్న నాళంవారి సత్రమూ, చందా [illegible], చూసినప్పుడల్లా యీ విషయం మాకు తక్కువ స్ఫురిస్తూ వుంటుంది.

[illegible]లో వున్న అనేకసత్రాలలో అనుదినమూ ఆగంతుకులనేకులు భోజనం చేస్తూ వున్నారు; కాని వారిలో చాలామంది అపాత్రు లని నిక్కచ్చిగా చెప్పవచ్చు. [illegible]వంట యేర్పాటు చేసుకోడానికో, పూటకూటియిళ్లలో భోజనం చెయ్యడానికో వారిలో చా[illegible]ంది తాహతు వున్నవారే. దానాల పనిమీద వచ్చినవారు—వ్యాపారసరణిలో వచ్చినవారు—నిర్విచారంగా కాలం గడిచిపోయే వసతు లుండినా పరాన్నభుక్కులుగానే వుండేవారు—ఇలాంటివారే ధర్మసత్రాలలో చాలా చోట్ల గుండిగలకు గుండిగలు మాయం చేస్తున్నారు.

ఇది ప్రశంసాపాత్రం కాదు. ఉదారపురుషుల దాన ధర్మాలకు ఇది మంచి వినియోగం కాదు.

వైశ్యులు ఈవిషయం బాగా యోచించాలి.

మరిన్ని, కొన్ని చోట్ల శ్రీరామనవమికి, కొన్ని చోట్ల గణపతినవరాత్రాలకు, కొన్ని చోట్ల దసరాపండుగులకు వైశ్యులు అపరిమిత మైన డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు. ఇది చాలా అనుచిత మైన పని.

వైశ్యులు యీసంగతులన్ను బాగా తరచి చూసుకోవాలి.

ఎక్కడికక్కడ వైశ్యులు, ఇప్పటి కయినా తమ అన్నసత్రాలనూ, సత్రాలనూ విద్యార్థులకు భోజనాలకూ, వసతులకూ వినియోగపరచడం చాలా అవసరం. ఇది యిలా యేర్పాటు అయితే పేదయువకు లనేకులు విద్యార్థులు కాడానికవకాశా లేర్పడతవి. బసలిచ్చి భోజనం పెట్టి చదువుకోమంటు తక్కిన ఖర్చు లెలాగో భరించుకుని, ఆందోళన తీరి, నిర్విచారంగా చదువుకుని, రాధాకృష్ణయ్యలూ, బోసులూ, తిలకులూ కాదగిన వారు మన పేదబాలురలోనూ, పేదయువకులలోనూ అనేకులున్నారు. అన్నదానానికి తగిన పాత్రులు వారి కంటే మరెవరూ లేరు.

వైశ్యులు, తమ అన్నసత్రాలను వైశ్యయువకుల కోసమే ప్రత్యేకించినా మేము ఆక్షేపించము. అందులో దోష మేమీ లేదు.

ఇలాంటి సూచన చేసిన శ్రీవీరభద్రస్వామిగారిని మేము మరీమరీ ప్రశంసిస్తున్నాము.

అయితే :

వైశ్యవర్ణంలో స్వామిగారి పదవి అత్యున్నత మైనది. నిజంగా ఆకులానికి, వారు, భూషణమై వున్నారు.

వారికి మంచి పలుకుబడి వున్నది.

కనక, యిలా సూచన చెయ్యడంతో తృప్తిపడక, వారు, ఇది ఆచరణకు వచ్చేటట్టు చూడకోరినాము.

కీ. శే. వద్దాది సుబ్బారాయడుగారు

మనకు, ఇక, సుబ్బారాయడుగారి భౌతికదర్శనం కాదు.

నిన్న లేనిది, తెల్లవారేటప్పటి కిలా జరగడం చింతాకరమే.

కాని, వారి దివ్యరూపం, యిదివరకే, అక్షరాస్యులైన ప్రతీ ఆంధ్రుడి హృదయంలోనూ వెలిసివుంది.

దానికి చలనం లేదు.

నిజంగా, మనిషి అయినవాడు కోరుకోవలసిన స్థితి యిదీ. సాధించుకోవలసిన ప్రాప్యమున్నూ యిదీ.



ప్రాణికోటికి మరణం యెప్పుడూ సన్నిహితమే. అసలు "మరణమే ప్రకృతి" అన్నాడు కాళిదాసు.

అయితే, పుట్టినవాడు, ఎలా పుట్టాడో అలా గిట్టవలసిందేనా?

మనిషి చావడం కోసమేనా భూమిమీద పుట్టడం?

లేక, మరణానంతరం యేదో సాధించుకోడం కోసమేనా పుట్టడమూ, పెరగడమూ, ప్రవృత్తుడు కావడమూనూ?

సుబ్బారాయడుగారి దీర్ఘజీవితం "కాదు కా" దని, మనకు, ముక్తకంఠంతో ఘోషిస్తున్నది.

"చతుర్వర్గఫలప్రాప్తి జీవితపరమావధి" అని కూడా అది చక్కగా బోధిస్తున్నది.

అయితే:

సంతతిసాహచర్యం—అధవా—తగినంత సాన్నిధ్యం లేకపోవడంవల్ల, వారి ధార్మికప్రవృత్తి, యిక్కడ వివరించతగినంతగా మాకు తెలవదు; కాని, జన్మతః పేదలే అయినా, సుబ్బారాయడుగారు, జీవితప్రారంభంలోనే దరిద్రదేవత యినపచేతుల పట్టు తప్పించుకోగలిగారు. తోటలు దొడ్లు—మిద్దెలు మేడలు—ఐహికభోగాలకు వారికేమీ లోపం లేకుండా వుండింది.

కొన్ని వడిదుడుకు లుండినా, వారి గార్హస్థ్యమున్నూ పేర్కొతగ్గదిగానే వుండింది.

ఇక చతుర్థపురుషార్థం మాట.

ఎలాంటి మహోన్నతజీవితంలోనూ కూడా, సమకాలికులకు, దోషాలు కనపడకపోవు.

అసలు, మానవజీవితానికే యెప్పుడూ సమగ్రత సిద్ధించదు.

కాని "ఫలానా జీవితం గుణబహుళమా, దోషభూయిష్ఠమా" అని ప్రశ్న వచ్చినప్పుడు, గుణబహుళమే అని చెప్పడానికి అవకాశా లుంటే అది ధన్యమే అని చెప్పడానికి సంశయం అక్కర్లేదు.

ఇక్కడ, సుబ్బారాయడుగారి జీవితం విషయంలో,— తెలుగులో వారికి చక్కని పాండితి వుండింది. అసమగ్రమైన ఆంధ్రవ్యాకరణంలోనూ సమగ్రమైన పరిజ్ఞానం వుండింది. వారి బోధనాశక్తిన్ని ప్రశంసాపాత్రంగానే వుండింది. తన్మూలంగా, వారికి, శిష్యులు సహస్రాధికంగా యేర్పడ్డారు.

సామాన్యుల జీవితాలకు, ఇది, దుర్లభమైన యోగ్యత. ...ం పేరిట

అయితే; ...లు చాలా

ఇదంతా సావధికం. ...ఆసామ్మ్ని,

దోషాలతో పాటు ఇదిన్ని రికార్డు కా: వినియో యోగదే. ... ర్లందరూ

ఇక వున్న దల్లా యేమి టంటే? ...నతటస్తపడితే

సుబ్బారాయడుగారు కవులు.

మరణకారణమైన పక్షవాతవ్యాధి కనప్తి లేకపోవారు, పద్యరచన చేస్తూనే వుండినారు. ...పాత్రం అని

బతికివున్నంతకాలమూ ఇలాగ నిరంతర నిర్మాణం చేసినవారు చాలా అరుదుగా వునాగా పర్యా

సుబ్బారాయడుగారు అనేకగ్రంథాలు రచి

వాటిలో కొన్నిటికి శాశ్వతపదవి తప్పకుండా సిద్ధిస్తుంది.

తరతరాలు గడిచినా, యుగయుగాలు గడిచినా, అవి, సుబ్బారాయడుగారిని చెయ్యెత్తి చూపిస్తూనే వుంటాయి.

ఈవిధంగా, సుబ్బారాయడుగారి జీవితానికి అకలుష మైన ప్రకాశం వొక్కటే నిలుస్తుంది.

గుణబాహుళ్యానికి ఇదే సరి అయిన నిదర్శనం.

ఇలాంటివారికి—అలాంటి స్థితిలో చతుర్థపురుషార్థం తక్కకపోవడం యెలా సంభవిస్తుందీ ?

ఇది యిలా వుండగా :

సుబ్బారాయడుగారు మంచి అదృష్టవంతు లనే మేము చెబుతాము.

వారు సహస్రమాసాలు జీవించారు.

వారి శరీరం చాలా దృఢ మైనది.

వారు, చేతినిండా సంపాదించుకున్నారు. ఉన్నది చక్కగా అనుభవించారు.

బతికినన్నాళ్లూ నిరామయంగా బతికారు.

కళ్లున్నందుకు ఫలంగా, వారు, ప్రపంచప్రవృత్తి పూర్తిగా చూశారు.

భార్య, కుమారుడు, కొమార్త, మనమలు—చక్కని సంసారం.

నిజంగా, వారు ధన్యులు.

అయినా, వారి అస్తమయం, వారి కుటుంబానికి—రాజమహేంద్రవరానికి—గోదావరిజిల్లాకి — ఆంధ్ర దేశానికి పెద్దదెబ్బ.

సారస్వతానికి వొక అదురుపాటు.

కవిపండితవర్గాని కొక తీరని లోపం.

మేము ఇందుకు వగస్తున్నాము.

[illegible]మని ఆత్మీయులకు మా సానుభూతిన్ని అందచేస్తున్నాము.

[illegible]నివారణ చట్టం *

[illegible]రాయి అనుమతి పొంది, యిది స్థిరపడి పోయింది. వచ్చి[illegible]ల్లోకిన్ని వచ్చింది. యిల్లల[illegible]

కాంగ్రెస్సుపక్షాని కిది వొకవిధంగా విజయధ్వజం. మరొకవిధంగా ధూమకేతువు.

అయితే మరి ప్రజలకు ?

తేలవలసిన సంగతి యిదీ.

శాసనసభలలో, ప్రతికూలపక్షంవారు, దీన్ని తీవ్రాతితీవ్రంగా యెదిరించారు.

ఏం ?

వారిలో రైతులు లేరూ ?

వారిలో, రైతులు కానివా రందరూ ద్వేషించేవా రేనా ?

కాంగ్రెస్సుపక్షంలో వొక్కరూ దీన్ని లేదు.

ఎంచేతా ?

వారందరూ రైతు లేనా ?

వారిలో, రైతులు కానివా రందరూ

మాత్రమే పుద్ధరించడానికి శాసనసభలకు

వర్తకులు, పారిశ్రామికులు, యినాందార్లు రికులు, జమీందార్లు, యోగక్షేమాల పట్టవలసిన పూచీ లేదూ వారికి ?

పోనీ, రాజగోపాలాచారిగారికి ప్రతి[illegible]

[illegible]కి వారిలో యెవరి కయినా గుండె[illegible]

ఈశాసనంవల్ల రైతులకు కలిగి[illegible] తగ్గడం వొక్కటే.

అప్పు తీరదు. తీరా లంటే— లంటే రైతే పుస్తో, పుడకో [illegible] కావాలి.

రైతు, అంత దిక్కులేని స్థితిలో వున్న[illegible] కార్లు ఇదివరకే దయతెలుస్తూ వున్నారు.

షావుకార్లలో రాక్షసులు లేరా అంటే రైతి ద్రోహులు లేరూ ?

శాసనప్రారంభానికి హద్దుపర్చరచి రైతులకుకొందర తగ్గించినవారు, అప్పులు వసూలు కావడానికి కూడా అవధి యేర్పరిచి షావుకార్లను ఉద్ధరించవద్దూ ?

షావుకారు లేకుండా రైతు నిలవకలడా? సంఘం నడుస్తుందా! ప్రభుత్వం కూడా అప్పు పుచ్చుకుంటూనే వుంటుందే!

ఈశాసనం చేసిన కాంగ్రెస్సుపక్షంవారే, అధికారం ఆక్రమించుకుని సంవత్సరం తిరక్కుండా, ౨౭౫ లక్షలు అప్పు చేశారే!

ఒకాంగ్రెస్సు మంత్రుల ఆర్థికపరిజ్ఞానం సమగ్రంకాదు.

నిజం,నదిన్నీ కాదు.

అయినవా రైతులకు పొలాలనుంచి యెంతో కొంత ఫల కోవలసిన యింటికి వచ్చే రోజులు. కాస్తో కూస్తో చేతులు సాధించుక్కొ్యే రోజులు.

ప్రాప్య పసమయంలో, వారికి షావుకార్లు ఆవశ్యకం కన యిదీ. చ్చు. షావుకార్లు యమదూతలుగా కూడా

ప్రాణంకొచ్చు. తొలకరించిన తరవాత మాట యేమిటి?

రణం యె సం యిప్పు డెవరికి రక్షకంగా కనపడు సన్నిహితమే. -అర్థతః మొండితనం నేర్పిందో వారికి, లు "మరణమే ఒడి యేదీ?

కృతి" అన్నాన్స ప్రభుత్వం దానికి మార్గం చూపిం కాళిదాసు.

అయితే, పుట్టేసం అప్పుడు యీబీదరైతులు ఎన్ని వలసిందేనా? సివస్తుందో యేమయినా ఆలోచిం మనిషి చావడం

లేక, మరణానంతరం వచ్చినా ప్రపంచంలో వడ్డీవ్యాపా మేనా పుట్టడమూ, లుచుకుంటె షావుకార్లు ఎంతెంత మూనూ? య్యగల రనీ—కాంగ్రెస్సుప్రభుత్వా సుబ్బారాయడువున్నట్టులేదు.

మనకు, ముక్తకంఠటి కలిగించినవారు రైతులు మాత్రమే "చతుషావుకార్లూ, ఇనాందార్లూ, తుదకి జమీం అది చక్కన్నూ కూడా తమ యీస్థితికి కారకులనీ దానికి తలవదు.

కాంగ్రెస్సువారు నిరపాయరిగా యేరు దాటారు.

వారి దృష్టిలో "ఓడమల్లయ్య" ఇప్పుడు "బోడి మల్లయ్య" అయిపోయాడు.

ఈ "బోడిమల్లయ్య" "ఓడమల్లయ్య" గా సాక్షాత్కరించే రోజులు మరి రావూ?

ఇంతకీ:

రైతుల కయినా యీశాసనం వుపయోగకరంగా వుందా?

అసలీ కాంగ్రెస్సు ప్రభుత్వానికి కర్షకు లంటే మంచి అభిప్రాయం వున్నదా?

కాంగ్రెస్సుపక్షంలోనే వున్న రైతులకూ, నియంతలకూ సయోధ్య యేమీ లేకపోవడం బహిరంగ రహస్యమే.

బేహారులో కాంగ్రెస్సు నియంతలు కర్షకులమీద విరుచుకునే పడిపోయివుండడం అందరికీ తెలిసిందే.

మన రాష్ట్రంలో, కాంగ్రెస్సు నియంతల ద్వేషానికి బాగా గురి అయివున్న రంగాగారి నాయకత్వంకింద రైతులు దీర్ఘయాత్రలు చేస్తూ కాంగ్రెస్సు మంత్రులకు ఉక్కిరిబిక్కిరి కలిగిస్తూ వుండడం కూడా జగత్ప్రసిద్ధమే.

ఇదంతా యీశాసనంలో ప్రతిఫలిస్తూనే వున్నది.

నిజంగా కాంగ్రెస్సు మంత్రులు, రైతులను, దగ్గిర వుండి తాచుపాము తోక తొక్కించి విడిచిపెట్టారు.

అంతే.

తిరగబడి అది కాటువేస్తే రైతులను రక్షించవలసిన పూచీ వారు పెట్టుకో లేదు.

ఈశాసనం యొక్క అంతర్యం యిదీ.

రైతువర్గాలను నాశనం చెయ్యడానికే కాంగ్రెస్సు మంత్రులు ఈశాసనం యిలా తయారు చేశారు.

"సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ" అని భగవద్గీత.

ఈకాంగ్రెస్సు నియంత లందరూ గీతకు మహాభాష్యాలు సాయించినవారే.

ఇక చెప్పవలసిందేమి వున్నదీ?

దుష్టులని పేరుపెట్టి కౌరవులను నాశనం చేసిన కృష్ణుడు, శిష్టు లని పేరున నెత్తి కెక్కించుకున్న పాండవులను, కడుపులు కాల్చి, మోడులు చేసి విడిచిపెట్టాడు గాని వుద్ధరించలేదు.

ఇంతే కాదు.

తన కులస్వాము లందరితోపాటు చెడతాగి, తందనా లాడి తానున్నూ సమూలంగా ఆరిపోయాడు గాని వృట్టి కట్టుకు వెళ్లాడలేదు.

మరి పర్యవసానం ?

· ఆమూలవిరాట్టుదగ్గిరనుంచి, యీ అవతారం దాకా అంతా వైష్ణవమాయ.

తెలుసుకోగలిగితే, దానికి భిన్నం అయినదే సత్యం. ధర్మబద్ధం. శాశ్వతమున్ను.]

ఆంధ్రరాష్ట్రప్రస్తావన రసాభాసం అయిపోతుంది

మన వేంకటప్పయ్యపంతులుగారు, ఉండివుండి, యిన్నాళ్లకి గంప్రగొడ్డలి చేతపుచ్చుకున్నారు.

చెన్నరాష్ట్రం యిక నాలుగు చెక్కలయిపోతుంది.

తప్పదు.

ఏమీ సందేహం లేదు.

బ్రిటిషుపార్లమెంటయినా యిక దీన్ని అడ్డలేదు.

ఇది యిలా జరిగితీరవలసిందే.

ఆలోచించి ఆలోచించి, రాజగోపాలాచారిగారు వేసిన యెత్తుకు మళ్లీ యెసగు కూడానా ?

చాలా చాలా బాగుంది.

*　　*　　*　　*　　*

ఆత్మప్రత్యయమూ, ఔచిత్యవిచారమూ, స్వధర్మనిష్ఠా, పరేంగితజ్ఞానమూ లేనిచోట యిక యేమి వుండినా వొకటే.

మరిన్నీ యేమి లేకపోయినా కూడా వొకటే.

దీప్తి అయినా, దీప్తిహాని అయినా జాతిపరంగా సంభవించేటప్పుడు కూడా మొగమోటపడే వ్యక్తులు రంగంలోనుంచి నిష్క్రమించడం మంచిది.

*　　*　　*　　*　　*

ఎప్పుడైతే, కాంగ్రెస్సాంధ్రులకు, ఆంధ్రమహాసభకంటే ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్సుసంఘమే నెత్తిమీది దేవత అయ్యిందో, అసర్గం వారి ఆంధ్రత్వం అప్పుడే కలుషితం అయిపోయింది.

వారి స్వాతంత్ర్యవాంఛ కూడా అప్పుడే పూర్వపక్షం అయిపోయింది.

ఇక వారేం చెప్పినా అది శుకానువాదం తప్ప మరేమీ కాదు.

*　　*　　*　　*　　*

భారతీయత్వం కంటే ఆంధ్రత్వం భిన్నం కాకపోతే—అభారతీయత్వం కంటే, మనకు, ఆంధ్రత్వం మొదటిదీ ప్రధానమైనదీ కాకపోతే—ఆంధ్రత్వమే మనకు గుండెకాయ కాకపోతే—ఆంధ్రత్వమే మన అభ్యున్నతికి సోపానం కాకపోతే—ఆంధ్రత్వమే మనకు విశిష్టత కలిగిస్తూ వుండకపోతే—ఆంధ్రత్వమే మన అస్తిత్వానికి మూలాధారం కాకపోతే—మనకు ప్రత్యేక కాంగ్రెస్సు సంఘం యెందుకు కావలసివచ్చింది ?

ఈ కమకలు లేని యీవిశుద్ధసత్యం కూడా అవగాహన కాకుండా, కాంగ్రెస్సాంధ్రుల బుద్ధికి గడ్డకట్టిన భావదాస్యం, మాయావరణం కల్పించేసింది.

దాన్ని చీల్చుకుని బైటికి రావడం వారికి సాధ్యం కాకుండా వుంది.

*　　*　　*　　*　　*

మద్రాసు అసెంబ్లీలో, తెలుగు, కన్నడము, తమిళము, మళయాళము—ఈ భాషలు ప్రచారంలో వున్న ప్రాంతాలను విడదీసి ప్రత్యేకరాష్ట్రాలుగా నిర్మించవలసినట్టు గవర్నమెంటుకి సిఫార్సు చేస్తూ వెంకటప్పయ్యగారి తీర్మానం.

ఏమిటి దీని భావం ?

ఆదిలో, భాషికరాష్ట్రసిద్ధాంతం ప్రతిపాదించినది ఆంధ్రులమైన మనమే.

మనలోనున్నూ, నిజంగా, యీగౌరవం చాలా మట్టుకి వెంకటప్పయ్యపంతులుగారికే తక్కవలసివున్నది.

కనక, వారు, ఆంధ్రమండలాలను విడదీసి ప్రత్యేకరాష్ట్రంగా నిర్మించాలని మద్రాసు అసెంబ్లీలో ప్రతిపాదిస్తే, అది వారికి జీవితసాఫల్యమూ, మనజాతికి ప్రత్యేకగౌరవమూ కలిగించే సన్నివేశం అవుతుంది.

కాని యిదేమిటి ?

ఈతీర్మానం యేమిటి ?

మనకు ప్రత్యేకరాష్ట్రం కావాలి. కనక దానికోసం మనం పాటుపడాలి. కొన్నాళ్లు మనకు నాయకులుగా వుండినారు కనక, వేంకటప్పయ్యపంతులుగారు, ఇంకా అలాంటి పదవిలోనే వుండాలంటే అసెంబ్లీలో యీ తీర్మానం తామే ప్రతిపాదించాలి.

కన్నడులకు కూడా ప్రత్యేకరాష్ట్రం కావాలా ? మనం అడ్డుపడము. చేయూత కూడా యిస్తాము. ప్రయత్నించుకోమనండి.

మళయాళీలకున్నూ ప్రత్యేకరాష్ట్రం కావాలా ? సంతోషం. మనం బలపరుస్తాము. సాధించుకోమనండి.

చివరికి అరవలకు కూడా ప్రత్యేకరాష్ట్రం కావాలా ? చాలా సంతోషం. అరవలలో యిలాంటి పరిణామం కలగాలనే మనం కోరుతున్నది. మహాబాగావుంది. మనం ప్రోత్సహిస్తాము. సాయం కూడా చేస్తాము. సంపాదించుకోమనండి.

ఇది సవ్యమైన మార్గం.

కాని, నాలుగు ప్రాంతాలూ ప్రత్యేకపరిచి భాషికరాష్ట్రాలు నిర్మించాలని మన వేంకటప్పయ్యపంతులుగారు కోరడమా ?

ఇందులో ఆలోచన యేమీ లేదు. దూరదృష్టి అసలే లేదు.

అర్థం లేనే లేదు. రాజనీతిపరిజ్ఞానం అనేది లేశ మయినా కనపడ్డం లేదు.

పంతులుగారు—పంతులుగారొక్కరే కాదు, ఆంధ్రశాసన సభ్యు లందరూ—కాంగ్రెస్సాంధ్రు లందరూ నయవంచనలో తగులుకున్నారు.

లేదంటే చెల్లదు.

ఇవాళ, మద్రాసులో, కాంగ్రెస్సుపక్షం ప్రభుత్వం చేస్తున్నది.

కాంగ్రెస్సుపక్షం అంటే, అందులో యేకొద్దిమందో ఆంధ్రులూ వున్నారు. ఏకొద్దిమందో అరవలూ వున్నారు. ఏకొద్దిమందో కన్నడులూ వున్నారు. ఏకొద్దిమందో మలియాళీలున్నూ వున్నారు.

కనక, నలుగురికీ సమానమైన—ఏకవాంఛ పుట్టినప్పుడు, అది, నలుగురికీ సర్వసాధారణమైన పక్షధర్మంగా శాసనసభలో పక్షనాయకుడు ప్రతిపాదించాలి. అంటే, ఇక్కడ పక్షనాయకత్వేనా ప్రధానమంత్రి అయి వున్న రాజగోపాలాచారిగారు ప్రభుత్వప్రస్తావనగా ప్రతిపాదించి దాన్ని, యేకగ్రీవంగా తీర్మానింపచెయ్యాలి.

మరొక తీర్మానం ప్రతిపాదించకూడదు.

ఇది యేమాత్రం గ్రహణశక్తి వున్నవారి కయినా అవగాహన అయ్యే విషయం.

అయితే; కాంగ్రెస్సువారు ఇది వెంకటప్పయ్యపంతులుగారు అనధికార ప్రస్తావనగా ప్రతిపాదించేటట్టు తీర్మానించుకున్నారు.

ఏం ?

ఇలా యెందుకు చెయ్యాలి ?

భాషికరాష్ట్రసిద్ధాంతాన్ని కాంగ్రెస్సు అంగీకరించిం దంటున్నారే ?

ఆచరణలో కూడా పెట్టిం దంటున్నారే ?

ఆంధ్రకర్నాటకరాష్ట్రాల విషయంలో తగిన ప్రయత్నాలు చెయ్యవలసిం దని కలకత్తా కాంగ్రెస్సు కార్యసంఘసభ మద్రాసు మంత్రులకు తాఖీదుకూడా పంపివున్నదే ?

దుస్థితిలో యిది యిలా యెందుకు జరిగిందీ !

అంటే ?

ఆంధ్రరాష్ట్రనిర్మాణం అంటే రాజగోపాలాచారిగారికి సుతరామూ యిష్టం లేదు.

అనేకసందర్భాలలో, వారి, ప్రాతికూల్యం ప్రకటిత మైనది.

ఆచారిగారే కాదు, అరవనాయకు లందరూ యీవిషయంలో యింతే.

ఈసంగతి మన కందరికీ స్పష్టంగా తెలిసిందే.

కాని కాంగ్రెస్సాంధ్రు లీమాట అంటే యెందుకో వులిక్కిపడతారు.

ఇలా అనడంవల్ల యేదో మూడుతుందని వారు తహతహలాడిపోతారు.

లేనిది వున్న దనుకోడం యెందుకూ ? దానివల్ల మంచి రసకందాయప్పట్టులో అపాయాలు సంభవించవూ ?

నిజం చెప్పుకుంటే ఆచారిగారు మనవాంఛ సాగనివ్వ రనా ?

వా రిదివరకే సాగనివ్వలేదనుకుంటేనా ?

ఈతీర్మానం అధికారరీత్యా తాము ప్రతిపాదించకపోవడం దీన్ని సాగనివ్వడం వుద్దేశంతోటేనా ?

ఇవన్నీ అనవసరభయాలు.

ఆచారిగారు కాదు, దేవుడు కూడా దీన్ని అడ్డుకోలేడు.

మనకు పట్టుదలా దీక్షా మాత్రం వుండాలి.

ఇది పార్లమెంటు చేతిలో వున్నదనే పరిజ్ఞానం మాత్రం మనకి వుండాలి.

అది లేకపోతే యేమీలేదు.

ఈజ్ఞానం వుంటే గవర్నరు, గవర్నరుజనరలు, స్టేటుసెక్రటరీ—అంతా మన కనుకూలు రవుతారు.

నిజానికి మనకి అనుకూలం కానిది కాంగ్రెస్సు వొక్కటే.

మన వాంఛకి విఘాతం కలిగించింది ఆదినుంచి యిప్పటిదాకా కాంగ్రెస్సు వొక్కటే.

ఎప్పటికిన్నీ కాంగ్రెస్సే యీప్రయత్నంలో మనకు ప్రతిబంధకం అవుతూ వుంటుంది.

ఇప్పటి సందర్భం అర్థం చేసుకుంటే చాలదూ ?

ఆంధ్రశాసనసభ్యులు యెనభైమంది రాష్ట్రం విషయం యెత్తుకో మంటే అందులో తక్కిన మూడు రాష్ట్రాల మాటా యెందుకు రానాలీ ?

ఈవిపరీతపు తీర్మానం వెంకటప్పయ్యగా రెందుకు ప్రతిపాదించాలీ ?

ఆచారిగారు దూరంగా యెందుకు వుండిపోవాలీ !

ఇందులో వున్న కిటుకేమి టంటే ?

ఇది అధికారతీర్మానంగా ప్రవేశపెడితే మంత్రివర్గం అంతా దీని విషయంలో పట్టుదలగా వుండాలి.

గవర్నరుచేత సిఫార్సు చేయించాలి. వైస్‌రాయి అనుమతి సంపాదించాలి. ఆపైవారి అనుకూల్యం సంపాదించాలి.

ఇందులో యేది కుదరకపోయినా జేబుల్లో పెట్టుకుని వున్న కాగితాలు పైకి తియ్యాలి.

అంటే, రాజకీయకైదీల విషయంలో బీహారు, యు. పి. మంత్రులు చూపించిన మార్గం తొక్కాలి.

దీన్ని అధికారతీర్మానంగా ప్రవేశపెడితే యింత పని అయినా జరుగుతుంది. లేకపోతే మద్రాసురాష్ట్రం నిమిషాలమీద నాలుగు రాష్ట్రా లయినా అయిపోతుంది.

మేము వున్న సంగతి చెబుతున్నాము.

ఆచారిగారికి ఆంధ్రరాష్ట్రం ప్రశ్నమీద పదవులు విడిచిపెట్టడమూ సమ్మతం కాదు. ఆంధ్రరాష్ట్రనిర్మాణమూ సమ్మతంకాదు.

కనక నే వారు ఈతీర్మానం వెంకటప్పయ్యగారి "భుజాస్కంధాలపై నారోపణ చేసినారు"

వెంకటప్పయ్యగారి తీర్మానం శాసనసభలో నెగ్గించనే వచ్చు. కాని దానిని గురించి తరవాయి గ్రంథం పట్టుదలతో నడిపించవల సిన పూచీ వుండదు.

అసలు, వెంకటప్పయ్యగారి తీర్మానానికి గవర్నరుగారి సిఫా రసే లభించదు,

ఇది యిలా కావాలనే వొక రాష్ట్రాన్ని యేకకాలంలో నాలుగు రాష్ట్రాలుగా విభజియ్య మనడం.

ఈసంగతి గుర్తించలేక, కృష్ణాపత్రిక, ఈసందర్భంలో ఆచార్యు లుగారిని చాలా పూనుకు వస్తున్నది.

"దీనిని గవర్నమెంటు తీర్మానముగ ప్రవేశపెట్టుటకంటె, ప్రజాతీర్మానముగనే ప్రతిపాదించి, గవర్నమెంటువారి పూర్ణామో దము బడయుటలోనే విశేషము గలదు" అని ప్రారంభించిన దా పత్రిక.

"గవర్నమెంటు తీర్మానముగ ప్రవేశపెట్టినయెడల, అపొజిష నులో నుండువారు దానిని ఆమోదించవచ్చును. లేక ప్రతిఘటించ వచ్చును. నాన్ అఫిషల్ తీర్మానమునకు అట్టి చిక్కు ఉండదు. జస్టిసువారు కూడ దీనిని బలపరిచెద రనుట నిశ్చయము. యూరోపియను మెంబర్లు యీవిషయమున తటస్థముగ నుండవచ్చునేమో కాని, వ్యతి రేకముగ మాత్ర ముండ రని చెప్పవచ్చును."

ఇది కృష్ణాపత్రిక హేతువిన్యాసం.

ఆత్మశక్తి కొరవడినవారూ, పరప్రత్యయనేయబుద్ధులూ, ప్రజల ప్రాపక్యాలకంటే భిన్నమైన ప్రాపక్యాలు కలవారూ చెప్పవలసిన మాట లివి.

ఏమంటే?

అపొజిషనులో వుండేవారి ప్రాతికూల్యానికి పాల్పడకుండా వుండవలసిన ఆవశ్యకం వున్నదా గవర్నమెంటు తీర్మానానికి! అది వుంటుం దంటే, గవర్నమెంటు, యిక చేతులు ముడుచుకుని కూచోవలసిం దేనా? ప్రకృతం, మద్రాసు అసెంబ్లీ, కౌన్సిళ్లలో వున్న అపొజిషనువర్గంవారు ప్రతిఘటించి మాత్రం యేమి చెయ్య గలరూ? ఏమి చెయ్యగలుగుతున్నారూ? నాన్ అఫిషల్ తీర్మా నాన్ని ప్రతిఘటించకూడ దని అపొజిషన్ వర్గాని కేమయినా అన్న వున్నదా? వెంకటప్పయ్యగా రంటే, ప్రకృతపు అపొజిషన్ వర్గపువారికి "వారేం ప్రతిపాదించినా శిరసావహించవలసిందే" అనే టంతటి భక్తి గాని "వారిని ప్రతిఘటించి బతకలేము" అనే టంతటి భయం గాని వున్నవా? నాన్అఫిషల్ తీర్మానాన్ని జస్టి సువారు "బలపరచెద రనుట నిశ్చయం" యెలాగా?

ఈవాదంలో రాజగోపాలాచార్యులుగారికి ప్రాతికూల్యం వహించలేని దౌర్బల్యం పూర్తిగా కనపడుతున్నది.

ఈసందర్భంలో ఆంధ్రపత్రిక కూడా రాజగోపాలాచారిగారిని సమర్థించడానికే పూనుకోవడం నిజంగా దురదృష్టం.

"మంత్రివర్గమువారు దానిని ప్రవేశపెట్టవలె నని కోరినచో నాలుగు ప్రాంతములకు వర్తింపకతప్పదు" దంటున్నది ఆంధ్రపత్రిక.

ఇప్పుడు నాలుగు ప్రాంతాలకూ వర్తించేటట్లే తీర్మానం తయారు చెయ్యబడ్డది కాదూ? మంత్రు లెందుకు తప్పుకున్నారూ?

దీనికి ఆంధ్రపత్రిక కారణాలకోసం వెదికింది. సరియైనది దొరక లేదు.

దొరకనే దొరకదు.

మళ్లీ వొకమాటు ఆలోచిస్తే ఆంధ్రపత్రిక ఈదారి విడిచిపెడుతుం దని మేము బాహాటంగా చెప్పగలము.

ఇంకా, ఎటు చూసినా ఈతీర్మానంవల్ల ప్రయోజనం కలిగే సన్నివేశాలు లేవు. ప్రయోజనం కలక్కుండా వుండాలనే యీ యెత్తులు ప్రారంభమైనవి.

మంత్రులకు ఇలాంటి వుద్దేశం లేదనుకోవడం ఆత్మవంచన తప్ప మరొకటి కాదు.

౧౩౪౭ ఫసలీ లాండు రెవెన్యూ రెమిషనులు

వీటి మొత్తం ౭౫ లక్షల రూపాయలు.

పంపకం యిలా జరిగింది

తెనుగు దేశంలో

౧	రీసెటిల్మెంటు అయిన జిల్లాలలో రీసెటిల్మెంటు రేట్ల తగ్గింపు మొత్తం	౧౪,౧౧,౯౩౭
౨	రీసెటిల్మెంటు కాని జిల్లాలలో మొరకభూములకు రు ౧ కి ౦-౨-౦ చొ॥ తగ్గింపు మొత్తం	౫,౨౧,౨౫౨
	వెరశి	౧౯,౩౩,౧౮౯

అరవదేశంలో

౧	రీసెటిల్మెంటు అయిన జిల్లాలలో రీసెటిల్మెంటు రేట్ల తగ్గింపు మొత్తం	౩౮,౩౮,౮౪౮
౨	రీసెటిల్మెంటు కాని జిల్లాలలో మొరకభూములకు రు ౧ కి ౦-౨-౦ చొ॥ తగ్గింపు మొత్తం	౫,౨౫,౦౨౯
	వెరశి	౪౩,౬౩,౮౭౭

అంటే?

అరవజిల్లాలకు ముట్టినది.	౪౩,౬౩,౮౭౭
తెనుగు జిల్లాలకు ముట్టినది.	౧౯,౩౩,౬౮౮
తేడా	౨౪,౩౦,౬౮౯

అరవజిల్లాలకు అదనంగా ముట్టినది, అక్షరాలా, యిరవై నాలుగు లక్షల ముప్ఫయివేల, ఆరు నందల, యెనభై యెనిమిది రూపాయలు.

?

హిందీ ముప్పు తెచ్చిపెడుతుంది

దక్షిణాదిని జరిగిన హిందీప్రతికూలసభలో అధ్యక్షులు సర్. కే. వి. రెడ్డినాయుడుగారు, హిందీవల్ల కలిగే అపకారాలు చక్కగా వివరించారు. అది యిప్పుడు మన కవసరం లేదనుకున్నారు. ఈవిషయంలో, నిజంగా, ఇంతవరకూ అంత సక్రమంగా విమర్శించి మాట్లాడినవారెవరూ లేరు; కాని రాజగోపాలాచారిగారికి అది బోధపడలేదు, కారణం? శాసనసభలో మాట్లాడుతూ, ఆచారిగారు, పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టడం తమకి కూడా యిష్టం లేదనీ, అయినా తప్పని సరి అయిన దనీ మొరపెట్టారు.

నిజమే కావచ్చు. ఇన్నాళ్లకయినా రాజగోపాలాచారిగారీ విషయం అంగీకరించడం బాగానే వుంది. ఇక్కడ మన కాంగ్రెస్సుప్రభుత్వం పాఠశాలల్లో హిందీని నిర్బంధంగా ప్రవేశపెట్టడానికి కారణం, వారికి, గాంధిగారివల్ల తీరని వొత్తిడి రావడం. ఇందులో యేమీ సందేహం లేదు. ఇదే కాదు, ఇంకా ఇలాంటి అనేకవిషయాలు, రాష్ట్రేతరుల వొత్తిడివల్ల మన మంత్రులు మన మీద రుద్దుతున్నారు. శాసనసభలో జవరుగారు ఈవిషయమే యెన్నో మాట్లు చెప్పి వున్నారు. ఆచారిగారు ఇప్పటికయినా యిది అంగీకరించడం యెంతకయినా మంచిదే.

ఆసభలో రెడ్డినాయుడుగారు కాంగ్రెస్సుమంత్రులు హిందీని పాఠశాలల్లో రుద్దడం మానకపోతే ప్రజలు ప్రతిఘటిస్తారని నిక్కచ్చిగా సూచించారు. పైగా ఇదీ కాంగ్రెస్సువారే నేర్పారన్నారు.

బాగుంది.

ఇలా చెయ్యడం చాలా అవసరం. ఉత్తరదేశీయుల దురాక్రమణ వాంఛని ఎదుర్కో డానికి ఇదీ మంచి సాధనం.

నిజంగా, అరవలు తమ కేమి కావాలో బాగా యెరుగుదురు.

మరి మనం?

పుస్తకసమీక్ష

యౌవనజ్వాల

ఇది ఒక ఖండకావ్యం. కుందుర్తి నరసింహారావుగారు, నాడు నాడు కూర్చిన పద్యాల నన్నిటినీ పేర్చి ఈపేరుగా ఆంధ్రభావుకుల కందించారు. నరసింహారావుగారు, ఎప్పటికప్పుడు భారత్యాదులలో ప్రకటించిన ఖండకావ్యాలను, నవ్యసాహిత్యప్రియాళువులు బహుశః, గమనించే వుంటారు. మిత్రులెవరికైనా, దీనిని నాకిచ్చి, దీని విలువ కట్టమన్నారు. తథాస్తు. ఈరోజున, ఆంధ్రయువకుల హృదయాలలో, ఒక మధనమూ—ఒక గవేషణా, సుడిగాలిలాగ, రవ్వల ఉవ్వెత్తుగా, లేస్తూన్నది. దీనివల్ల, అనేక కావ్యాలూ—కథానికలూ అవిరళంగా, పుట్టుకొని వస్తున్నాయి. నిలవనీ—నశించనీ, అట్టికావ్యాలలో "యౌవనజ్వాల" ఒకటి. దీనిలో ఇతరఖండకావ్యాలకంటే విలక్షణమైన గుణములూ, దోషాలూ, కూడ నిండి వున్నవి. ఈనాడు ఇంచుమించు దేశాన్ని వూపే సమస్య లన్నింటిమీదా, ఇందులో పద్యాలున్నాయి. కార్మికుల, కర్షకుల, కష్టాలూ, స్వాభిమానదీక్ష, మాతృదేశభక్తి స్వాతంత్ర్యకాంక్ష, విప్రలంభప్రేమ, ఇత్యాదివిషయాలిందు కావ్యత్వము పొందాయి. ఈకావ్యవైవిధ్యంవల్ల, విసుగుపుట్టకుండా పుస్తకం చదువవచ్చు. కాని, యిందలి ప్రేమభావవర్ణన తరచు వాచ్యముగాను—అసుందరముగానూ వుండి అనాస్వాద్యమవుతూన్నది. ఈదోషం ఇప్పటి ఖండకావ్యాల్లో, బహుధా గోచరిస్తూన్నది. అయితే—ఇతడు, కావ్యముఖాన పలికే ప్రతిమాటా తపనంతో ఊది పలికినట్టు తోస్తుంది. ఇతనిపద్యాల్లో చాలామాటలు ఆవేశంలోనుంచి పుట్టి వర్ణ్యవిషయానికి, మంచి సాహాయ్యం చేశాయి. 'మనము' 'సంశయము.' 'పాపము' 'అద్భుతము.' అనేవి చదివినప్పుడు ఇది స్ఫురిస్తుంది. విమర్శసౌకర్యంకోసం ఈకావ్యాన్ని రెండు ఖండాలు చేస్తే పూర్వఖండం చాలవరకు అపరిణతంగా కన్పడుతుంది. 'పట్టపగలు' నుంచి 'ఏది' వరకూ పూర్వఖండ మనీ తదుపరి ఉత్తరఖండ మనీ అనుకుందాం. పూర్వఖండానికి మచ్చు—'ధర్మము' అనే కావ్యం ఇందులో ఒక మహావిరూపమైన ప్రకృతితోచ అని ఉపమానోపమేయభావం మూడుపద్యాలలోనూ విన్యస్తమైంది. ఇందులో ఉపమానోపమేయాలకు సామాన్యధర్మం కొన్నిచోట్ల సరిపోక అర్థస్ఫూర్తి అడ్డిపోతూ పదేపదే సందేహాలు మొలవక తప్పడంలేదు. ఇట్లాగే ఈఖండంలోని ప్రకృతి యుద్ధము 'ఉషస్సు' 'సంప' అనే కావ్యాలలోని కొన్ని పద్యాలకు, సరియైన అర్థసంపాదన క్లిష్టమైవున్నది. ఇంతేకాక ఇందులో అనర్థక సమాసాలూ—అపశబ్దములూ విరివిగా వున్నాయి—కొన్ని లక్ష్యానికి—'భూహృదయ రాగసౌందర్యము' 'భానుబింబపీట' 'దోగ్ధ్రులకాంతులు' 'కేరునవు' 'పుండరీకతండము' 'నీటిలోమాడిపోవు' ఇత్యాదులున్నాయి.

యౌవనజ్వాల ఉత్తరఖండం చాలవరకు బాగున్నది. 'జమదగ్ని' అనే కావ్యం రచయిత పలుకు పొందికనూ—భావావిష్కరణశుద్ధినీ సువ్యక్తం చేస్తూన్నది. ఇందులో ఆస్వాద్యములైన కావ్యాలు 'పిలుపు' 'జయభేరి' పాపము' కూలీనెలత 'స్వచ్ఛందగానము' వంటివి వున్నాయి.

ఇందులోనూ కొన్ని అప్రయోగాలు లేకపోలేదు. 'ప్రణయగంధబాణము' 'అహఃప్రభలు' 'పరిమళకాంతులు' 'యోచించి' 'ఊహాకృతి' ఇత్యాదులు. మొత్తంమీద—ఈకావ్యము ఆస్వాద్యము అని చెప్పవలసివస్తే నేను చూపించిన తప్పులు అడ్డుతగలవు. కాని కావ్యానికి మాత్రం అపకర్షను కూర్చి తీరుతాయి. ఏది యెట్లయినా—

"ఏచందమున శ్రుతి కందినా। ఆనందపడువా రుందురు గదా
పాడరా? స్వచ్ఛందగీతి। బ్రతుకమందానందగీతి"

ఇ. హ.

దీని వెల ౦-౧౨-౦

కావలసినవారు, గ్రంథకర్తను, "సండే టైమ్సు" మద్రాసు

ఆధునికాంధ్ర వాఙ్మయం

నాళం కృష్ణారావుగారివి

1 [illegible], 0-8-0, 2 పాలకరగలు 0-2-0, 3 గో[illegible] ముక్తలు 0-4-0, 4 [illegible]కలు 0-5-0, 5 [illegible] బుడగలు 0-6-0, 6 గోగికలు 0-2-0, 7 [illegible] 0-2-0, 8 ముద్దు 0-4-0, 9 దీపం వళి 0-8-0, 10 విరజండ 0-8-0.

కవిశేఖరపురం రాజావారివి

శ్రీ రాధామాధవము 1-8-0.

గ్రంథకర్త: చింతలపూడి ఎల్లనార్యుడు.

కవితా సమితివారివి

1 [illegible] 1-0-0, 2 ఉత్కళపతనము 0-12-0, 3 ప్రభవ 0-8-0 4 పూలమాల 0-4-0.

మునిమాణిక్యం నరసింహారావుగారివి

1 కాంతంకథలు 1-0-0, 2 నేను మా కాంతం 0-4-0, 3 ఉపాధ్యాయుడు 0-8-0, 4 వక్రరేఖ 1-0-0.

పురాణం సూరిశాస్త్రిగారివి

1 నాట్యోత్పలం 1-0-0, 2 నాట్యాశోకం 1-0-0, 3 విమర్శ పారిజాతం 1-0-0, 4 ఆంధ్రనాటక సంస్కరణం 0-4-0.

ప్రకీర్ణకాలు

1 నాకాభంగం 0-12-0, 2 గోల్కొండకవుల సంచిక 2-0-0, 3 ఉన్నాలవిషాదం 0-12-0, 4 రెడ్డిరాజుల విర్ధయచంద్రిక 1-4-0, 5 సంఘోద్ధరణం 0-6-0, 6 కర్నూలు రాజవంశావళి 0-2-0, 7 ప్రాచీనాంధ్ర నాకాశీవనచారిత్రం 1-0-0, 8 మానిషాధ 0-12-0, 9 మకుళమాల 0-12-0, 10 సుందరి 1-0-0, 11 నాటకోపన్యాసములు 1-0-0, 12 హృదయ విహంగము 0-4-0, 13 ఆంధ్రమహాసామ్రాజ్యము 1-4-0, 14 Age of Mahabharatawar 1-0-0, 15 జడగంటలు 0-8-0, 16 రహస్యరేఖ 0-8-0, 17 చక్రపాణి 0-8-0, 18 ఆంధ్రకావ్యాలంకార సూత్రవృత్తి 1-4-0, 19 సచ్చిదానందం 1-0-0, 20 గీతమాలిక 0-12-0, 21 సోమనాథవిజయం 0-12-0, 22 భాగవతావతరణం 0-8-0, 23 నవకుసుమాంజలి 1-4-0, 24 చంద్రగుప్త 1-4-0, 25 పునర్వివాహం 1-0-0 26 సాహిత్యమీమాంస 1-8-0, 27 నాటకవిమర్శ 2-0-0, 28 విరక్తి 0-8-0, 29 [illegible] 2-0-0, 30 [illegible] 0-10-0, 31 ఆంధ్ర[illegible] 0-8-0, 32 [illegible] 0-8-0, 33 విజయనగర [illegible] ఆంధ్రవాఙ్మయ [illegible] 1-8-0, 34 [illegible] 1-0-0, 35 [illegible] 1-0-0, 36 [illegible] 2-0-0, 37 [illegible] 0-10-0, 38 [illegible] 0-8-0, 39 [illegible] 1-0-0, 40 [illegible] 0-8-0, 41 [illegible] 0-8-0, 42 [illegible] 0-8-0, 43 [illegible] 0-8-0, 44 [illegible] 0-8-0, 45 [illegible] 0-2-0, [illegible] 0-4-0.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

1 రక్షాబంధనం 1-0-0, 2 శ్మశానవాటిక 0-8-0, 3 [illegible]కాంత 0-4-0, 4 [illegible] 0-2-0, 5 కలంపోటు 0-8-0 6 విజయనగరరాజుల కథలు 0-2-0, 7 చిత్తూరు రాజులకథలు 0-8-0, 8 ఢిల్లీచక్రవర్తుల కథలు, 0-8-0, 9 గోల్కొండనవాబుల కథలు 0-1-0 10 ప్రబుద్ధాంధ్ర అయిదోసంపుటం [illegible] చక్రాని [illegible] 2-0-0.

కురుగంటి సీతారామయ్యగారివి

[illegible] రాజుల చరిత్ర. 2-0-0

రాయప్రోలు సుబ్బారావుగారివి

1 [illegible]జలి 1-0-0, 2 [illegible] 1-0-0

చిలుకూరి వీరభద్రరావుగారివి

1 ఆంధ్రులచరిత్ర 5వ భాగం 2-0-0, 2 శ్రీనాథమహాకవి 2-0-0 3 అళియరామరాయలు 1-8-0, 4 తిమ్మరుసుమంత్రి 1-0-0.

గొబ్బూరి వేంకటానందరాఘవరావుగారివి

మహామేధావులు. 1-0-0

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారివి

1 తెనుగు తోబుట్టువులు 0-8-0, కవిగారి ముసుగడ 0-8-0.

డాక్టరు గుళ్లపల్లి నారాయణమూర్తిగారివి

ఆరోగ్యశాస్త్రము 2-0-0

(ఇది ఆంధ్రయూనివర్సిటీవా రేర్పరిచిన పోటీపరీక్షలో అత్యుత్తమమైన దని నిశ్చయించబడి గొప్ప బహుమతి పొందిన గ్రంథము)

R. V. R. జగపతివర్మగారివి

1 పిఠాపురసంస్థానచరిత్రము 1-0-0, 2 పద్మనాభయుద్ధము 0-12-0, 3 రామవిలాసము 0-10-0, 4 ఆంధ్రులకథలు 0-10-0, 5 ఆంధ్రదేశకథలు 0-12-0.

కృష్ణకౌండిన్యులవారివి

వరద నారుచరిత నాటకము 0-8-0

ఓరుమళ్ల కామేశ్వరరావుగారివి

1 కోపదారి మొగుడు, 5 అంకోళ నాటకం 0-4-0.

ముక్కపాటి నరసింహశాస్త్రిగారివి

1 ప్రతిబింబములు (చిన్నకథలసంపుటి) 0-12-0, 2 ఏకోదరులు (నవల) 0-8-0.

మానేమండ రామారావుగారివి

1 మధ్వాచార్యులవారి చరిత్ర 1-0-0, 2 భారతీయవిద్యాచరిత్ర 0-12-0.

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి

[illegible] 0-4-0.

కాటూరి, పింగళివార్లవి

[illegible] 0-8-0.

కళాభివర్ధనీ పరిషత్తు రాజమండ్రి